ప్రజాశక్తి

శుక్రవారం 10 నవంబరు 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కార్మికోద్యమ నేత డేవిడ్

● పలువురు నేతల నివాళి ● నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి మన్నం డేవిడ్ పేదలు, మున్సిపల్ కార్మికుల సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గురువారం కన్నుమూసిన ఆయన ఇటు యూనియన్లోనూ, అటు పార్టీలోనూ వివిధ స్థాయిల్లో బాధ్యతలు నిర్వర్తించారు. మురికివాడల అభివృద్ధికి పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా కచ్చా డ్రైన్ల పూడికతీత వంటి శ్రమదానంలో ప్రధాన పాత్రపోషించారు. అప్పట్లో ఎక్కువగా ఉన్న పూరిగుడిసెల్లో తరుచూ జరిగిన అగ్నిప్రమాదాల్లో నిరాశ్రయులైన పేదలకు భోజన వసతి ఏర్పాటులో, ఇతర సేవా కార్యక్రమాల్లో డేవిడ్ ఎంతో చురుగ్గా ముందుండేవారు. కార్పెంటర్ల సమస్యలపై యూనియన్‌ను ఏర్పాటు చేసి వారి తరపున పోరాడారు. తన కుటుంబంతోపాటు తమ్ముళ్ళు, వారి పిల్లలు, బంధువులు కూడా పార్టీ, యూనియన్ కార్యకలాపాల్లో పాల్గొనేలా చేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపుకోసం, మునిసిపల్ కార్మికులకు గుడిబండగా ఉన్న 279 జీఓ రద్దుకు రాజీలేని పోరాటం చేశారు. అలాగే వెహికల్ డిపోలో మంచినీటి సమస్య, మరుగుదొడ్డి, ఇతర మౌలిక సదుపాయాల కోసం ఉద్యమించారు. పని ప్రదేశాల్లో, రోడ్డు ప్రమాదాలకు గురై మరణించిన, క్షతగాత్రులైన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని, కార్మికులను తొలగించినా వారిని పనిలోకి తీసుకోవాలని ఇలా ప్రతి సందర్భంలో అనేక సార్లు ఆందోళనలు నిర్వహించారు. యూనియన్ నేతలను కలుపుకొని అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. నిరసనల సందర్భంగా పలుసార్లు కేసులు, జైలు శిక్షలకు గురైనా వెరవలేదు. మున్సిపల్ కార్మికుడికి ఎక్కడ సమస్య ఉంటే అక్కడ డేవిడ్ ఉండేవారు. కార్మికులకు, నాయకులకు తలలో నాలుకలా పనిచేశారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడే సందర్భంలో, ఏదైనా జఠిలమైన సమస్యలపై చర్చల సందర్భంగా కార్మికులకు మేలు చేసే విధంగానే ఆయన ఆలోచనా విధానం ఉండేదని తోటి యూనియన్ నేతలు గుర్తు చేసుకుంటున్నారు. కార్మికుల సమస్యలతో పాటు (మిగతా 6లో)

రాష్ట్ర అవసరాలకు కెజి బేసిన్ గ్యాస్‌ను ఉపయోగించాలి

● సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు
● కృష్ణాజిల్లాలోకి ప్రవేశించిన ప్రజా రక్షణ భేరి మందస యాత్ర

మచిలీపట్నంలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, సభకు హాజరైన జనం (పైన)

కెజి బేసిన్‌లోని గ్యాస్‌ను గుజరాత్‌కు తరలించకుండా రాష్ట్ర అవసరాలకు ఉపయోగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇలా చేస్తే గ్యాస్ సిలెండర్‌ను రూ. 400కే ప్రజలకు ఇవ్వొచ్చన్నారు. అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా మందసలో ఈనెల 2న ప్రారంభమైన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ఏలూరు జిల్లా కలిదిండి, ముదినేపల్లి మీదుగా గురువారం కష్ణాజిల్లా గుడివాడలోకి ప్రవేశించింది. అనంతరం మచిలీపట్నం వరకు యాత్ర సాగింది. ఏలూరు జిల్లా కలిదిండి, ముడినేపల్లి మీదుగా కష్ణాజిల్లాలోకి ప్రవేశించిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు గుడివాడ, పెడన, మచిలీపట్నంలలో ఘన స్వాగతం లభించింది. గుడివాడ, మచిలీపట్నంలో బైక్ ర్యాలీలు నిర్వహించారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

నేడు ఎన్‌టిఆర్ జిల్లాలోకి యాత్ర

రాణిగారితోటలో ముగింపు సభ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

అసమానతలు లేని అభివృద్ధి కోసం మందస నుంచి విజయవాడ వరకు సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర శుక్రవారం ఎన్టీఆర్ జిల్లాలోకి ప్రవేశించనుంది. సిపిఎం రాష్ట్ర కార్యవర్గదర్శి సభ్యులు మంతెన సీతారాం, లోకనాథం నేతృత్వంలో ఈనెల 2న శ్రీకాకుళం జిల్లా మందస నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో కొనసాగుతున్న యాత్ర పోరంకి మీదుగా శక్రవారం సాయంత్రం 5 గంటలకు కానూరు మీదుగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలోకి ప్రవేశించనుంది. అక్కడ నుండి కామయ్యతోపు, పటమట ఎన్టీఆర్ సర్కిల్, కృష్ణవేణి రోడ్డు, రామలింగేశ్వరనగర్ కట్ట, కరకట్ట మీదగా రాణిగారితోటకు యాత్ర చేరుకుంటుంది. రాణిగారితోటలోని సిపిఎం, సిఐటియు కార్యాలయం వద్ద సాయంత్రం 6 గంటలకు ముగింపు సభ జరుగుతుంది.

బాలుడి మృతదేహాన్ని సందర్శిస్తున్న ఎంఎల్ఎ వెలంపల్లి, కమిషనర్ దినకర్ తదితరులు

డ్రైన్లో పడి బాలుడు దుర్మరణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పాతర రాజరాజేశ్వరి పేటలో విషాదం చోటుచేసుకుంది. డ్రైన్‌లో పడి ఐదేళ్ల బాలుడు మరణించాడు. ఈ ఘటన గురువారం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం... పాత రాజరాజేశ్వరి పేటలో నివాసం ఉంటున్న సుభాని, షర్మిల దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. సులేమాన్ అష్రఫ్ (5) చివరి సంతానం. తండ్రి సుభానీ వెల్డింగ్ పనులు చేస్తుంటాడు. అష్రఫ్ ఆర్‌సీఎం స్కూల్‌లో 1వ తగరతి చదువుతున్నాడు. ఆరోగ్యం బాగలేక బుధవారం పాఠశాలకు వెళ్లలేదు. ఇంటి వద్ద పిల్లలతో ఆడుకోవటానికి బయటకు వెళ్లాడు. అయితే ఆడుకోవటానికి వెళ్లిన బాలుడు ఎంతసేపటికీ ఇంటికి రాకపోయేసరికి చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ లేకపోవటంతో బుధవారం రాత్రి టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు (మిగతా 6లో)

డిసెంబర్లో అమరావతి బాలోత్సవం 6వ పిల్లల పండుగ

ప్రజాశక్తి - విజయవాడ : అమరావతి బాలోత్సవం 6వ పిల్లల పండుగ డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పి.రామరాజు, ఆర్.కొండలరావు ఒకప్రకటనలో తెలిపారు. బాలోత్సవ అధ్యక్షులు ఎస్.పి.రామరాజు అధ్యక్షతన గురువారం జరిగిన బాలోత్సవం ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా అమరావతి బాలోత్సవం గౌరవ అధ్యక్షులు చలవాది మల్లిఖార్జునరావు మాట్లాడుతూ విజయవాడతోపాటు ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, మిషనరీ విద్యాసంస్థల బాల బాలికల్లో ఉన్న సజనాత్మకత వెలికి తీయటానికి ఐదేళ్లుగా బాలోత్సవం పిల్లల పండుగ నిర్వహిస్తున్నామని తెలిపారు. 6వ బాలోత్సవాన్ని దేశభక్తి ప్రధాన అంశంగా తీసుకుని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 రోజులపాటు జరిగే బాలోత్సవం పిల్లల పండుగలో 39 అకడమిక్, 16 సాంస్కృతిక అంశాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, నగర ప్రముఖులు పెద్ద ఎత్తున ఆదరించి విజయవంతం చేయాలని కోరారు.

11న అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవాలు

హాజరుకానున్న ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 11న స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్న దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ గురువారం ఐజిఎంసి స్టేడియాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆజాద్ జయంతి ఉత్సవాలకు దాదాపు 5 వేల నుండి 6 వేల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఒకరికి జాతీయ పురస్కారంతోపాటు 8 మందికి అబుల్ కలాం లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, 78 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, 78 మందికి ఉత్తమ విద్యార్థి అవార్డులను ముఖ్యమంత్రి ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి డైరెక్టర్ షేక్ మస్తాన్ వలి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి షాషి ఉన్నీసాబేగం, ట్రాన్స్‌కో ఇఇ సుధాకర్ పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు, కమిషనర్ దినకర్

పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పంటలను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-నందిగామ

తీవ్ర వర్షాభావం వల్ల పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. నందిగామ నియోజకవర్గ ప్రాంతంలో నీరందక దెబ్బతిన్న పత్తి పంటను సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్‌తో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మునగచర్ల, అనాసాగరం గ్రామాలలో వేదాద్రి ఎత్తిపోతల పథకం అందుబాటులో ఉన్నా నీరందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లాలో 14 కరువు మండలాలు ఉంటే రెండు మండలాలనే ప్రకటించడం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరువు వల్ల దెబ్బతిన్న పంటలకు పంటల భీమా కల్పించాలని, రైతులకు న్యాయం చేయాలని 20, 21 తేదీల్లో కరువు దీక్ష చేపడతామన్నారు. కరువు సమస్యపై క్యాబినెట్లో చర్చించకపోవడం బాధాకరమన్నారు. రైతుల సమస్యల గురించి చర్చించని క్యాబినెట్ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదైన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, వర్షాభావం వల్ల ఎండిపోయిన పంటలను సర్వే చేసి రైతులకు వంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు లంకా దుర్గారావు, కొట్టు రమణ, తాడి పైడియ్య, కట్టా చామంతి, మన్నే హనుమంతరావు, పరుచూరి రాజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన

ప్రజాశక్తి-గంపలగూడెం: ధాన్యం కొనుగోలులో అధికారులు అప్రమత్తంగా ఉండి కొనుగోలు చేయాలని ఎన్టీఆర్ జిల్లా సివిల్ సప్లై డెవలప్మెంట్ మేనేజర్ జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో వివిధ అధికారులకు కొనుగోళ్లపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గోనె సంచులు, కొనుగోళ్ల డేటా, రైతు వివరాలు తప్పులు లేకుండా సక్రమమైన రీతిలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ అంశాలను డిజిటల్ స్క్రీన్ ద్వారా చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జి బాలకృష్ణారెడ్డి, సాయిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

16న హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు దేవదాయ శాఖ అధికారులు మరియు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త ప్రతినిధి సమక్షములో ఈ నెల 16వ తేదీ హుండీలు లెక్కించటం జరుగుతుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి సి జయ ప్రకాష్ బాబు తెలిపారు.

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి : జడ్జి శైలజ

ప్రజాశక్తి-మైలవరం: వచ్చే నెల 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని మైలవరం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎం శైలజ పిలుపునిచ్చారు. స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్ధవరపు వెంకటరావు అధ్యక్షతన గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడటానికి అవకాశం ఉన్న సివిల్ క్రిమినల్ కేసులను పరిష్కారం చేసుకొని డబ్బు సమయాన్ని ఆదా చేసుకోవాలన్నారు. సామాన్య ప్రజలు న్యాయం కోసం న్యాయవాదిని నియమించుకోలేని సందర్భంలో వారి వార్షిక ఆదాయం లక్ష రూపాయలు లోపు అయితే స్థానికంగా ఉండే కోర్టు వారికి న్యాయవాదిని నియమించి న్యాయం అందే విధంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు బార అసోసియేషన్ అధ్యక్షురాలు అధ్యక్షురాలు పద్మశ్రీ, సీనియర్ న్యాయవాదులు వీటి కిషోర్, మా దుఆంజనేయులు, రవికుమార్, రమేష్ బాబు పాల్గొన్నారు.

జాతీయ న్యాయ సేవా దినోత్సవం

ప్రజాశక్తి-నందిగామ: జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా గురువారం న్యాయమూర్తులు, న్యాయవాదులు నందిగామ పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కోర్టు నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కోర్టు జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయ సేవలు అర్హులైన వారు ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు న్యాయ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ రాజ్యం, జూనియర్ సివిల్ జడ్జిలు తిరుమలరావు, రియాజ్, నందిగామ బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ బండి మల్లికార్జునరావు, జిల్లా కోర్టు పిపి రంగా, పిపి మట్ట ప్రసాదు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అజాద్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులోనే మిర్చి కొనుగోలుకు చర్యలు : ఎంఎల్ఎ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ

ఇక నుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలోనే మిర్చి కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నామని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలుపై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు, ట్రేడర్స్‌తో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొన్నటి వరకు కోల్డ్ స్టోరేజ్‌ల వద్ద మిర్చి కొనుగోలు జరిగేదని, రైతులు తమ పంటను కోల్డ్ స్టోరేజ్ వద్ద నిల్వ చేసుకుంటూ ట్రేడర్స్‌కు అమ్ముకునే వారని చెప్పారు. కొంతమంది మధ్యవర్తులు, దళారుల కారణంగా రైతులు నష్టపోవాల్సి వచ్చేదని, ఇటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలోనే మిర్చి కొనుగోలు జరిగేలా చర్యలు చేపట్టే విధంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జెడి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మహమ్మద్ మస్తాన్, ఎడియం మంగమ్మ, డిడి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-తిరువూరు: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తిరువూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో విద్యార్థులకు గురువారం స్వాతంత్రోద్యమంలో గ్రంథాల యోద్యమం నాయకుల పాత్రపై వక్తృత్వ, చెప్పుకో చూ ద్దాం పోటీలు, గ్రంథాలయాలు-ఉపయోగాలు, సౌకర్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయాధికారిణి పద్మావతి పర్యవేక్షించారు.

వైసిపి హయాంలోనే అభివృద్ధి : ఉదయభాను

- **పలుచోట్ల వైసిపి కార్యక్రమాలు**

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చంద్రబాబు చిన్నాభిన్నం చేసిన వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గాడిలో పెట్టారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని 15వ సచివాలయం తొర్రగుంటపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, యువ నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజలను దోచుకున్నాడని, నేడు మన జగన్మోహన్ రెడ్డి సచివాలయం ఎదుటే బోర్డు పెట్టి ఎంతమందికి ఏ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందో విషయాలను వెల్లడిస్తున్నారని అన్నారు. తొర్రగుంటపాలెంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వనీకుండా టిడిపి నాయకులు కోర్టులో కేసులు వేస్తున్నారని తెలిపారు. త్వరలో లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, దుర్గ గుడి డైరెక్టర్ నంబూరి రవి, పట్టణ అనుబంధ విభాగ అధ్యక్షులు బద్దు నాయక్, షేక్ మొహిద్దిన్ పాల్గొన్నారు. **వన్‌టౌన్:** సుపరిపాలన కోసం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ కావాలని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఎపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని స్థానిక 34 డివిజన్ కేదారేశ్వరపేటలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ విద్య, వైద్యం, సంక్షేమం, ఆర్థిక వ్యవస్థలో జగనన్న వచ్చాక రాష్ట్రం అగ్రభాగంలోఉందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేషన్ల ఛైర్మన్లు అసిఫ్, తోలేటి శ్రీకాంత్, కార్పొరేటర్ బండి పుణ్యశీల, దుర్గ గుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్ పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. అనంతరం నాగులూరు సెంటర్లో వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బోలగాని తిరుపతిరావు,ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, సీనియర్ నాయకులు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి, రామినేని వీరస్వామినాయుడు, సర్పంచ్ ముదగాణ నాగబాబు పాల్గొన్నారు. **కంచికచర్ల:** పరిటాల గ్రామంలో నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు సచివాలయం వద్ద వైసిపి జెండా ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో వైసిపి ప్రభుత్వం హయాంలో అర్హత కల్గిన లబ్దిదారులకు అందజేసిన సంక్షేమ పథకాల వివరాలు, అభివద్ధి పనుల వివరాలతో కూడిన చార్టర్ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, వైస్ ఎంపిపిలు బండి మల్లిఖార్జున్‌రావు, వెలగలేటి మాధవి, నాయకులు చింతా రవి, మార్త శ్రీనివాస్, కర్ల రాధిక, రామకృష్ణ, మాగంటి వినయ్ పాల్గొన్నారు. **వత్సవాయి:** మక్కపేట గ్రామంలో ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య వైసిపి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ కొలుసు రమాదేవి, గ్రామ సర్పంచి గుడేటి సారమ్మ, గ్రామ అధ్యక్షులు కనగాల రమేష్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మక్క పేట సొసైటీ అధ్యక్షులు కొండబోలు బ్రహ్మం, ఎంపీటీసీ రమాదేవి, జడ్పిటిసి దేవమణి పాల్గొన్నారు. **గంపలగూడెం:** మండలంలోని అనుములంకలో కార్యక్రమాన్ని ఎంపీపీ జి.శ్రీలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ పథకాలను వివరించారు. **విజయవాడ:** సెంట్రల్ నియోజకవర్గంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని 26వ డివిజన్ మారుతీనగర్లో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక వైసీపీ డివిజన్ ఇంఛార్జి అంగిరేకుల నాగేశ్వరరావు గొల్లభామ, డివిజన్ కోఆర్డినేటర్ కోలా నాగాంజనేయులు, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే మల్లాది విష్ణు నిర్వహించారు. తొలుత ర్యాలీగా తరలివెళ్లి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. 29వ సచివాలయ పరిధిలో మొత్తం సంక్షేమ పథకాల లబ్ధిదారుల సంఖ్య, ప్రతి పథకానికి పంపిణీ చేయబడిన మొత్తాన్ని "సంక్షేమ పథకాల బోర్డ్" ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. నాలుగున్నరేళ్లలో జగనన్న ప్రభుత్వం చేసిన అభివద్ధిని, సాధించిన విజయాలను ప్రజలకు వివరించే కార్యక్రమమే 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. విద్య, వైద్యం, గహ నిర్మాణం, వ్యవసాయం, పరిశ్రమలు, జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం, ఉద్యోగాల కల్పన, ఇలా 20 అంశాలను ప్రజల ముందు పెట్టబోతున్నట్లు తెలిపారు.



వన్‌టౌన్‌లో...

జగ్గయ్యపేటలో మాట్లాడుతున్న ఉదయభాను

పరిటాలలో...

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - గుడివాడ : ట్రాఫిక్ పోలీసు వారి నిబంధనల మేరకు ప్రతి వాహనదారుడు తన వాహనమును నడపాలని ట్రాఫిక్ రూల్స్ కి విరుద్ధముగా నడపరాదని గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాను ప్రకారం గుడివాడ డిఎస్పీ పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలో వాహనాలను తనిఖీ చేశారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి ఉయ్యూరు : కార్తీక మాసం పురస్కరించుకుని ప్రతి శని, ఆదివారాల్లో పంచారామ పుణ్యక్షేత్రాలు దర్శించు కునేందుకు ఉయ్యూరు నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కెవిఎస్ఆర్కే ప్రసాద్ గురువారం తెలిపారు. ఈనెల 18, 19, 25, 26 డిసెంబరు 2, 3, 9, 10 తేదీల్లో ప్రత్యేక బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రాత్రి 11-45 గంటలకు ఉయ్యూరు బస్ స్టాండ్ నుండి బయలుదేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలో పరమ శివుని దర్శించుకుని రాత్రికి ఉయ్యూరు చేరుకుంటుందన్నారు. సూపర్ లగ్జరీ చార్జీ ఒక్కొరికి రూ.1200, అల్ట్రాడీలక్స్ రూ.1115గా నిర్ణయించామని ఒకే గ్రామం నుంచి 35 మంది ఉంటే అక్కడినుంచే బస్సు ఏర్పాటుచేస్తామన్నారు. వివరాలకు 7382893468. 8919366868 సెల్ నంబర్లకు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం : ఉయ్యూరు డిపో పరిధిలో ప్రయాణికుల సలహాలు, సూచనలు, సమస్యల సేకరణ నిమిత్తం శుక్రవారం ఉదయం 11 గంటలనుండి 12 గంటలవరకు డయల్ యువర్ డీ ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. 9959224796 నంబరుకు ఫోన్చేసి సూచనలు, సందేహాలు తెలపవచ్చని పేర్కొన్నారు.

నేడు కంకిపాడులో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 10 వ తేదీన పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి మధ్యాహ్నం వరకు అర్జీలు స్వీకరించి అనంతరం జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి శాఖలకు సంబంధించిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్య లను పరిష్కరిం చేందుకు కృషి చేస్తారన్నారు.కంకిపాడు మండలంలోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

14 నుంచి ధాన్యం కొనుగోళ్లు : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోలుకు అంతా సిద్ధంగా ఉండాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొ న్నారు. గురువారం కలెక్టరేట్లోని తన చాంబర్లో పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖ అధికారులతో ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 317 రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు సిద్ధమైనట్లు తెలిపారు. ఈ-క్రాప్ నమోదు ఆధారంగా జిల్లాలో 10.5 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం వచ్చే అవకాశం ఉందని, ఇది దృష్టిలో పెట్టుకుని సంబంధిత అధికారులు ముందు నుంచే అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. గత ఏడాది ధాన్యం సేకరణలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, అవి మరల పునరావతం కాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 14 నుంచి ధాన్యం కొనుగోళ్ల ప్రారంభమవుతాయని, ఆ ప్రకారంగా అవసరమైన గోనె సంచులు, ధాన్యం రవాణా వాహనాలు, జిపిఎస్ ట్రాకింగ్ పరికరాలు మరోసారి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

పరిశీలించుకోవాలని చెప్పారు. ఇప్పటికే తొలి దశగా రెండు లక్షలకు పైగా గోనె సంచులను ఆయా రైతు భరోసా కేంద్రాలకు చేర్చడం జరిగిందని, 300కు పైగా రవాణా వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పా పరిస్థితులకు అనుగుణంగా వీటి సంఖ్యను పెంచుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా పౌర సరఫరాల అధికారిణి వి.పార్వతి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారిణి ఎన్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కెయులో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు అంబరాన్నంటాయి. ప్రతి సంవత్సరం జరిగే విధంగా విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. కొత్తగా మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు, రెండవ సంవత్సరం విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా ఆర్. విజయ కుమారి, ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ డీన్ ఆచార్య వై.కె. సుందరకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. జ్ఞానమణి ఇంజనీరింగ్ విద్యార్థులకు తన ప్రత్యేక ఆశీస్సులను అందజే శారు. ప్రిన్సిపల్ విజయకుమారి మాట్లాడుతూ నాలుగేళ్ల కోర్సు లో తమ విద్యార్థులు, క్రమశిక్షణతో, మంచి ప్రవర్తన కలిగి, శ్రద్ధగా చదువు కోవాలని సూచించారు. ఆచార్య వై.కె. సుందర కృష్ణ, పరీక్షలు నియంత్రణాధికారి .ఆర్. కిరణ్ కుమార్, ఇంజనీరింగ్ కళాశాల పూర్వ ప్రధానోపాధ్యా యులు డా .ఎమ్. బాబు రెడ్డి, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి పాలనలో యువత భవిష్యత్తు లేదు : ఆళ్ల

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ :రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న అంధపాలనతో రాష్ట్ర జనాభాలో కోటిన్నరకు పైగా ఉన్న యువత భవిష్యత్తు అంధకారంగా మారిందని సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రంగన్నగూడెం గ్రామంలో గన్నవరం తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్ ఆధ్వర్యంలో గ్రామ తెలుగు యువత నూతన కమిటీని ఎన్నుకునేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రంగన్నగూడెం గ్రామ తెలుగు యువత కమిటీ నూతన అధ్యక్షులుగా కొలుసు వెంకట రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఆళ్ళ సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బత్తిన గంగాధర్, కోశాధికారిగా యడవల్లి నిరంజన్రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ వైసిపి పాలనలో ఈ నాలుగు సంవత్సరాల్లో ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో

మాట్లాడుతున్న ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని, నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన రూ. 3000 నిరుద్యోగ భతిని జగన్ రెడ్డి రాగానే రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కొసరాజు నాగసాయిరాం, గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత కోఆర్డినేటర్ కంభంపాటి బాల నరేష్,ఎంపిటిసి సభ్యులు పునుజూరు,లక్ష్మీనారాయణ, ఎంపిసీఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, మొవ్వ వేణుగోపాల్ పాల్గొన్నారు.

న్యాయ సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నూతన తరహా న్యాయసేవా శిబిరాలను ఏర్పాటు చేసి న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం అని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అరుణ సారిక స్పష్టం చేశారు. జాతీయ న్యాయసేవా దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కృష్ణా జిల్లా, మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత న్యాయ మూర్తి అరుణ సారిక మాట్లాడుతూ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఈ సంవత్సర కాలంలో 1,36,623 కేసులను లోక్ అదాలత్ ల ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. 540 న్యాయవిజ్ఞాన సదస్సులను నిర్వహించి, 389 మందికి న్యాయసహాయం అందించామన్నారు. ప్రజలందరూ కూడా ఈ న్యాయసేవా ధికార సంస్థ సేవలను ఉపయోగించు కోవాలని కార్యదర్శి కె వి రామకృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, న్యాయ వాదులు, పోలీసులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : న్యాయ సేవల దినోత్సవం గురువారం ఉయ్యూరులో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్, ఉయ్యూరు బార్ అసోసియేషన్, శ్రీశ్రీనివాస విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమం స్థానిక జూనియర్ సివిల్ కోర్టు వద్ద జడ్జి కె. శ్రీహరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, శ్రీనివాస విద్యాసంస్థ విద్యార్థులతో న్యాయ సేవా దినోత్సవ అవగాహన ప్రదర్శన కోర్టు వద్ద నుండి ప్రధాన సెంటరు వరకు నిర్వహించారు. న్యాయవాదులను లయన్ క్లబ్ తరపున సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. క్లబ్ జిల్లా క్యాబినేట్ ట్రెజరర్ నూకల వెంకట సాంబశివ రావు, క్లబ్ ఉయ్యూరు అధ్యక్షుడు ఎండీ ఇస్మాయిల్, కార్యదర్శి నల్లాశ్రీనివాస్, ప్రతినిధులు కుటుంబరాజు, రావులపల్లి సుధాకర్, శ్రీశ్రీనివాసా విద్యా సంస్థల చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్ పాల్గొన్నారు. ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వలోనే జిడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో గురువారం "నేషనల్ లీగల్ సర్వీస్ డే"సందర్భంగా కార్మికుల హక్కులు చట్టాలు పై ఆ న్యాయస్థానం న్యాయమూర్తి పి. రాజన్ ఉదయ్ ప్రకాష్ ప్రసంగించారు. అనాధరైజుడ్(అసంఘటిత) సెక్టార్ ద్వారా జీవనం కొనసాగించే కార్మికులందరికీ సంబం ధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయస్థాన ప్రాంగణంలో నిర్వహించిన ఈ సమావేశంలో న్యాయస్థానం పర్యవేక్షకులు పీవీ శివయ్య, మొవ్వ బార్ అసోసియేషన్ పాలకమండలి సభ్యులైన పులి శ్రీనివాసరావు (అధ్యక్షుడు), కొల్లూరు రామాంజనేయులు (ప్రధాన కార్యదర్శి), కూరేటి శ్రీ వెంకటేశ్వరరావు (ఉపాధ్యక్షులు) పాల్గొన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం మందపాకల గ్రామ శివారు ప్రాంతాలలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో కోడూరు ఎస్సై వి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం పేకాట శిబిరంపై మెరుపు దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ సిఐ ఎల్ రమేష్ కోడూరు పోలీస్ స్టేషన్ వద్ద పత్రికలు సమావేశం నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి వారి దగ్గర ఉన్న 61 వేల ఎనిమిది వందల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు అవనిగడ్డ సిఐ తెలిపారు.

రాగివైరు చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు వల్లూరు పాలెం రొయ్యూరు గ్రామాలలో మూడు ట్రాన్సార్మర్లు దొంగిలించి వాటిని పగలగొట్టి రాగి వైర్లు అమ్ముకున్న దొంగలను పట్టుకొని అరెస్టు చేసి కోర్టుకు అప్పగించినట్లు ఎస్సై విశ్వనాథ్ తెలిపారు. గత నెలలో మూడు ట్రాన్సార్మర్లు దొంగలించారని విద్యుత్ ఏ.యి.దేవదాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశామని చింతపూడి కనక రత్నం, లింగాలబత్తిన అరుణకుమార్, గంజి సందీప్, మాతంగి సుధీర్, మరో మైనర్ బాలుడు ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి వద్ద నుంచి 60 కేజీల రాగి వైరు, రెండు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసికోర్టులో హాజరు పరిచామని తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని దేవరపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని గురువారం పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేసేమని ఎస్సై విశ్వనాధ్ తెలిపారు. గ్రామానికి చెందిన సోమన పరశురామయ్య అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని వచ్చిన సమాచారం మేరకు శోధన నిర్వహించగా 12 క్వార్టర్ మద్యం బాటిళ్లు దొరికాయని దీనిపై కేసు నమోదు చేశానని ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.

ఆస్తి పత్రాల ఫోర్జరీ కేసులో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడవల్లి గ్రామంలో సొంగ క్రిస్టిసన్ వేరొకరికి చెందిన ఆస్తిని ఫోర్జరీ చేసి అనుభవించిన కేసులో నేరం రుజువు కావడంతో గన్నవరం కోర్టు జడ్జి ముద్దాయికి ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ గురువారం తీర్పు చెప్పారు. సేకరించిన వివరాల ప్రకారం.. గూడవల్లి గ్రామానికి చెందిన రవి వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. తమ కుటుంబానికి చెందిన స్థలానికి దొంగ డాక్యుమెంట్లు సష్టించి దానిలోకి ప్రవేశించడమే కాకుండా అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నించాడని క్రిష్టి సన్ పై కేసు నమోదు అయింది. ఈ కేసు లో విచారణ చేసిన న్యాయస్థానం ముద్దాయి పై నేరం నిరూపణ కావడంతో 5 సంవత్సరాల జైలుశిక్ష, పది వేల జరిమానా విధించారు. కోర్టులో గన్నవరం పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్న వాదనలు వినిపించారు..

విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలో విద్యుత్ వినియోగదారులు గృహాల,వాణిజ్య సముదాయాలు లపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ ఈఈ కే.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు 38 బందాలుగా ఏర్పడి 635 గృహ సర్వీసులు, 627 వాణిజ్య సముదాయాలు సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 136 సర్వీసులకు అదనపులోడు వాడుతున్న వారికి 5,30,000 అక్రమ కేటగిరీ లో వినియోగిస్తున్న రెండు సర్వీసులకు రూ. 20,000 లు జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని, విద్యుత్ చౌర్యం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగినట్లయితే 9440812362, 9440812363, 83310 14951 సమాచారం ఇవ్వాలన్నారు. ఈ విద్యుత్ విజిలెన్స్ తనిఖీలలో మచిలీపట్నం ఈఈ ఎం భాస్కరరావు, మచిలీపట్నం టౌన్ డిఈఈ కె రామకృష్ణ, రూరల్ డిఈఈ శ్రీనివాసరావు, పెడన డిఈఈ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

2,178 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: టిడిపి నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని) ఆధ్వర్యంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సహకారంతో ఇబ్రహీంపట్నం యమ్‌విఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో 2178 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరమైన ప్రజలందరికీ ఈ నెల 21న ఉయ్యూరు రోటరీ నందు ఆపరేషన్ చేయించడం జరుగుతుందని నిర్వాహకుల తెలిపారు. తెలిపారు.ఈ మెడికల్ క్యాంపును భారీ విశేష స్పందనతో ప్రజలు సద్వినియోగం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జంపాల సీతారామయ్య, రామినేని రాజా, చుట్టుకుదురు శ్రీనివాస్‌రావు, చిట్టి బాబు, కొండపల్లి కౌన్సిలర్స్ కర్మికొండ శ్రీ లక్ష్మీ, మైలా సైదులు, చుట్టుకుదురు వాసు, ముప్పసాని భూలక్ష్మి, పులి అరుణ కుమారి, జల్లి కాంతారావు, మైలా మహాలక్ష్మి, ధర్మకోటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: పట్టణ పరిధిలోని పదో వార్డులో గురువారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్.జయరాం పర్యటించారు. వార్డులోని వీధులలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించి వంద శాతం చెత్త సేకరణ జరగాలని సూచించారు. స్థానిక ఎన్‌టిఆర్ రోడ్డు, కృషి కాలేజ్ రోడ్డు, బజాజ్ షో రూమ్ ఎదురు రోడ్డులలో పారిశుధ్య పనులను పరిశీలించి, పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. దోమల వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ సుబ్బారావు పాల్గొన్నారు.

16వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని 16వ వార్డు రామాలయం వీధి, దేవరశెట్టి వారి వీధి, సత్రం సెంటర్లలో బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, మనుగడ కోసం రానున్న ఎన్నికల్లో సైకో దిగిపోవాలి చంద్రన్నకు మద్దతుగా ఓట్లు వేసి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రచార భేరి కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరువూరు: పజల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంచడానికి నవంబర్ నుండి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు జన విజ్ఞాన వేదిక సైన్స్ ప్రచార భేరిని నిర్వహిస్తుందని, దానిలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం, సైన్స్ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం వంటివి చేస్తామని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్ తెలిపారు. బుధవారం రాత్రి తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రచార భేరి కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాస్వామ్యం కోసం సైన్స్, లౌకికవాదం కోసం సైన్స్ అనే నినాదంతో సైన్స్ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జెవివి ప్రతినిధులు ఎం.రాంప్రదీప్, డి.సుదర్శన్, ఎం.సుధాకర్, బి.సైదులు పాల్గొన్నారు.

చందర్లపాడులో...

కొండపల్లిలో...

తిరువూరులో...

ప్రజా రక్షణభేరి సభను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-చందర్లపాడు: ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే సిపిఎం ప్రజా రక్షణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని చందర్లపాడు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సిపిఎం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హస్సాన్, వేల్పుల ఏసోబు, చిన్నశ్రీనివాసరావు, ఎస్‌కె ఉద్దండుసాహెబ్, కనగాల సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** రాష్ట్ర సమగ్రాభివద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15న ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు కోరారు. గురువారం మండలంలోని చిల్లకల్లు, గౌరవరం, పోచంపల్లి, గుండబోయినపాలెం, బండిపాలెం, వేదాద్రి, జయంతిపురం, ధర్మవర ప్పాడు తండా గ్రామాలలో బైక్ జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ బహిరంగ సభకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాంప్రసాద్, రావెళ్ల శేషు, దంతాల నరేంద్ర, జుజ్జువరపు వెంకటరావు, కోట రవికుమార్, బాలు, దాశరధి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు జంట సినిమా హాళ్ల సెంటర్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.నాగేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్‌వి భద్రం, బలగాని వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు, ఆకుల రవి, చప్పిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ ఆరో వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.గోపాల్, సయ్యద్ ఖాసిం, గోపీనాయక్, కర్రీ వెంకటేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 9, 10, 11 వార్డుల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రజా రక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని, ప్రత్యక్షంగా సభ లో పాల్గొని మద్దతు తెలియజేయాలని కోరారు. ఊటుకూరు గ్రామంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ కార్యదర్శి యం మహేష్, కమిటీ సభ్యులు ఎ విఠల్ రావు, చింతల శివ, నాయకులు షేక్ బాషా, బొమ్మసాని సురేష్, కె నాగేశ్వరరావు పాల్గొన్నారు. **విజయవాడ:** ప్రజారక్షణ భేరీ బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో మహిళలతో రెడ్ శారీస్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి మాట్లాడుతూ సభకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.సరోజ, జి ఝాన్సీ, సుప్రజా, ఆషా, షకీలా, దేవీకుమారి, పిచ్చమ్మ, రత్నకుమారి, సిహెచ్.అరుణ, బి.అమ్ములు పాల్గొన్నారు.

విజయవాడలో ర్యాలీ

దీపావళిని సురక్షితంగా జరుపుకోవాలి

- **ప్రముఖ నేత్ర వైద్యులు ఆదిత్య**

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ

పిల్లలు పెద్దలు అందరు సంతోషంగా ఎదురుచూస్తున్న దీపావళి పండుగ వచ్చేసిందని వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలని ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్యులు డాక్టరు ఆదిత్య కపూర్ అన్నారు. నగరంలోని హాస్పిటల్ కాన్ఫరెన్స్ హల్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకను మరింత ఆనందంగా సురక్షితంగా జరుపుకునేందుకు కొన్ని భద్రతా సూచనలను తెలిపారు.. వెలుగులు చిమ్మే దీపావళిని సంతోషంగా చేసుకోవటం తోపాటు సురక్షితంగా జరుపుకోవటం కూడ ముఖ్యమే. అన్నారు. మనం కాల్చే బాణాసంచ వలన మనకు, మన ప్రియమైన వారికి, పర్యావరణకు ఎలాటి ఇబ్బందులు సమ్భవిస్తాయో కూడ గమనించాల్సి ఉంటుంది అన్నారు. అధీకృత తయారీదారుల నుండి మాత్రమే బాణసంచా కొనుగోలు చేయాలి మరియు వాటిని రెండు రోజుల పాటు ఎండలో పూర్తిగా ఆరనీయాలిఅన్నారు.. పిల్లలకు అందకుండా టపాకాయలను అట్టపెట్టి లో పెట్టి గ్యాస్ సిలిండర్లు లేదా నూనె డబ్బాలు వంటి వాటికి దూరంగా సురక్షితంగా దాచి పెట్టాలన్నారు. పిల్లలు టపాకాయలను పెద్దల పర్యవేక్షణలో కాల్చాలన్నారు. టపాకాయలను బహిరంగ ప్రదేశంలో మాత్రమే కాల్చాలన్నారు. టపాకాయలు కాల్చే ప్రదేశం సమీపంలో బకెట్లతో నీళ్ల సిద్ధంగా ఉంచుకోవాలి పొరపాటున కాలితే వెంటనే చల్లర్చుటకు వీలవుతుంది. అన్నారు. ఒక వేళ తీవ్రంగా కాలితే ఆ వ్యక్తిని ఒక దుప్పట్లో చుట్టి సమీప ఆసుపత్రికి వెంటనే తరలించాలన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్

ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని 34, 38, 49, 56 డివిజన్లలో నాలుగు సచివాలయలలో పరిధిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ఆయన సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్నా ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో క్యాంపులు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశీల, బుల్లా విజయ్, వాసా బాబు, రబ్బానీ, గురు నాయుడు, బోమ్ము మధు, పాశం శివ, కటన్ కరిముల్లా పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టని అధికారులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గంలో ప్రధాన ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం కంటే అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో పని చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మున్సిపల్ అధికారులు పట్టణంలో అక్రమ అపార్ట్మెంట్లపై నేటి వరకు కఠిన చర్యలు తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణదారులకు నోటిసులిచ్చి చేతులు దులుపుకుంటున్నారని పలువురు అంటున్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో తాత్కాలిక చర్యలు తీసుకుని తమ పని పూర్తి అయినట్లు వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.

అక్రమ అపార్ట్మెంట్ల నిర్మాణాలతో నందిగామ పట్టణం కళకళలాడుతూ ఉంది. రెండు నెలలుగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి బదిలీ అయిన ఆ పోస్ట్ ఇంత వరకు భర్తి చేయకపోవడం విశేషం. శానిటరీ ఇన్స్పెక్టర్ గత ఏడాదికి పైనే లేకపోవడం విశేషం. ఇక్కడికి వచ్చిన శానిటరీ ఇన్స్పెక్టర్ చార్జీ తీసుకొని అనారోగ్యం పేరుతో సెలవుపై వెళ్లి ఇటీవల వచ్చి డిప్యూటేషనుపై తెనాలి పురపాలక సంఘానికి వెళ్లారు. ఆయన జీతం నందిగామ ప్రజలది. పనులు మాత్రం తెనాలి ప్రజలకు చేయడం విమర్శలకు తావిస్తుంది. మున్సిపల్ ట్రేడ్ లైసెన్సు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నా పురపాలక సంఘం అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

బరియల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వెస్ట్ గ్రీనరీ పనులు నత్తనడకన నడిచి ప్రస్తుతం మూలన పడింది. పట్టణ పరిధిలో సిఎస్‌ఆర్ ఫండ్స్‌తో నిర్మాణం సాగిస్తున్న రోడ్ల విషయంలో అనాలోచిత చర్యలు కారణంగా నేటి వరకు పట్టణంలో సరి అయిన మంచినీటి సరఫరా, డ్రైనేజి వ్యవస్థ లేదు. విద్యుత్ పరిస్థితి కూడా అదే విధంగా తయారైంది. గాంధీ సెంటర్లో విగ్రహాల తొలగింపు ఏర్పాటు విషయంలో మున్సిపల్ అధికారులు అనేక తప్పిదాలు చేసి కోర్టు ద్వారా మొట్టికాయలు వేయించుకున్నారు. కమిషనర్ వార్డు పర్యటనలప్పుడు తప్ప పట్టణంలో పారిశుధ్యం కనుచూపు మేరలో సక్రమంగా కనిపించక పోవడం విశేషం.

ఆర్అండ్‌బి అధికారులు పట్టణ పరిధిలో ఎక్కడ ఏ పని చేస్తారో ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంది. సిఎస్‌ఆర్ ఫండ్స్ పేరుతో ప్రధాన రోడ్లను ఇష్టానుసారంగా తవ్వి సగంలో వదిలేసారు. గాంధీ సెంటర్ విగ్రహాలు రోడ్లు వెడల్పు పేరుతో అర్ధరాత్రి విగ్రహాలు తొలగించి నెలలు కావస్తున్నా నేటి వరకు అక్కడ తట్ట మట్టి కూడా పోయలేదు. ఇంకా అనేక ప్రజా సమస్యలు తిష్ట వేసినా అధికారులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గుడివాడలో స్వాగతం

మాట్లాడుతున్న కె. ధనలక్ష్మి

పెడనలో యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

కెజి బేసిన్ గ్యాస్‌ను రాష్ట్ర అవసరాలకు ఉపయోగించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు
- కృష్ణాజిల్లాలోకి ప్రవేశించిన ప్రజా రక్షణ భేరి మందస బస్సు యాత్ర

ప్రజాశక్తి - కష్ణాప్రతినిధి, గుడివాడ, మచిలీపట్నం రూరల్

కెజి బేసిన్‌లోని గ్యాస్‌ను గుజరాత్‌కు తరలించకుండా రాష్ట్ర అవసరాలకు ఉపయోగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇలా చేస్తే గ్యాస్ సిలెండర్‌ను రూ. 400కే ప్రజలకు ఇవ్వొచ్చన్నారు. అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా మందసలో ఈనెల 2న ప్రారంభమైన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ఏలూరు జిల్లా కలిదిండి, ముదినేపల్లి మీదుగా గురువారం కష్ణాజిల్లా గుడివాడలోకి ప్రవేశించింది. అనంతరం మచిలీపట్నం వరకు యాత్ర సాగింది. ఈ సందర్భంగా గుడివాడ మున్సి పల్ కార్యాలయ సెంటర్లో పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి.రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ధరల నియంత్రకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల ఆదాయాలు తీవ్రంగా పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 300 శాతం వరకు ధరలు పెరిగాయన్నారు. వీటి నియంత్రణకు తమ పార్టీ ప్రత్యామ్నాయాలు చూపుతోందన్నారు. ప్రపంచ దేశాల ఆకలి సూచీలో దేశం 111వ స్థానానికి దిగజారిందన్నారు. సామాన్యులపై జిఎస్‌టి భారాలు మోపుతున్న కేంద్రం కార్పొరేట్ల పన్నులను మాత్రం తగ్గించిందన్నారు. ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసిన ప్రధాని మోడీ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదన్నారు. సంపద మొత్తం కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. కార్పొరేట్లు చెల్లించాల్సిన రూ.15 లక్షల కోట్లు రుణాలను మాఫీ చేసిందన్నారు. కార్పొరేట్లకు ఇచ్చే రాయితీలు రైతులకిస్తే దేశంలో రైతుల ఆత్మహత్యలు ఉండవన్నారు. పవన, నీటి, సోలార్ విద్యుత్‌ను కార్పొరేట్లకు అప్పగించకుంటే యూనిట్ విద్యుత్‌ను ఒక్క రూపాయికే ఇవ్వొచ్చన్నారు. గుడివాడ, మచిలీపట్నంలో జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ దళితులు, గిరిజనలు, బీసీలకు సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు పెట్టకుండా సామాజిక సాధికార యాత్రలు చేసే నైతిక హక్కు వైసిపికి లేదన్నారు. 2.4 లక్షల బ్యాక్ లాగ్ పోస్టులు, 40 వేల ఉపాధ్యాయ పోస్టులు రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయలేదన్నారు. మచిలీపట్నంలో సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఓట్ల కోసం మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లును ఆమోదించారని, కానీ దానిని 2029 ఎన్నికల్లో అమలు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. మహిళల హక్కులు చిత్తశుద్ధి ఉంటే బిల్లును ఈ ఎన్నికల్లోనే కేంద్ర ప్రభుత్వం అమలు చేసేదన్నారు. రాష్ట్రంలో 35 వేల మంది మహిళలు కనిపించకుండా పోయినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టడం లేదన్నారు. మహిళల అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.హరిబాబు మాట్లాడుతూ గిట్టుబాటు ధరలు అందక రైతులు ఒకపక్క నష్టపోతుంటే నిత్యావసరాల ధరలు మాత్రం ఆకాశాన్నంటుతున్నాయన్నారు. దీనికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమన్నారు. కేరళలో క్వింటా ధాన్యానికి మద్దతు ధరకన్నా అదనంగా రూ.600 చెల్లిస్తున్నారని, మన రాష్ట్రంలో మాత్రం ఎకరాకు రూ.13 వేలు రైతు భరోసా కింద ఇచ్చి సరిపెట్టుకోమంటున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత ఉన్న జిల్లా కేంద్రం మచిలీపట్నం పాలకుల నిర్లక్ష్యానికి గురైందన్నారు. మచిలీపట్నానికి చెందిన వైసిపి, టిడిపి నేతలు మంత్రులుగా పనిచేసినా డ్రైనేజి, తాగునీటి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్లపై నడుం లోతు నీరు నిలిచిపోతోందన్నారను. 360 రోజులూ దోమలు బెడద ఉంటుందన్నారు. బందరు పోర్టు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. కృష్ణాయూనివర్సిటీకి తాగునీటి సౌకర్యం, వసతి గృహాలు సమకూరలేదన్నారు. ఈ సభల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.వి.నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కొల్లాటి శ్రీనివాస్, కృష్ణాజిల్లా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, వి.జ్యోతి, మాదల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పవన్, తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు గీతాలాపన చేసి నత్య ప్రదర్శన చేశారు.

వై.నరసింహారావు

ఎం. హరిబాబు

బూర సుబ్రహ్మణ్యం

ఆర్‌సిపి రెడ్డి

గుడివాడలో వినతిపత్రం సమర్పణ

ప్రజానాట్యమండలి కళాకారుల నృత్యాలు

వినతిపత్రాల సమర్పణ

ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రకు పలువురు వినతి పత్రాలను అందజేశారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం, పంచాయతీ, మున్సిపల్, భవన నిర్మాణ కార్మికులు, కృష్ణా డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఆటో మొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

గుడివాడలో వినతిపత్రం సమర్పణ

గుడివాడలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

యాత్రకు పలుచోట్ల ఘన స్వాగతం

- గుడివాడ, మచిలీపట్నంలో బైక్ ర్యాలీలు

ఏలూరు జిల్లా కలిదిండి, ముదినేపల్లి మీదుగా కష్ణాజిల్లాలోకి ప్రవేశించిన ప్రజారక్షణ భేరి బస్సు యాత్రకు గుడివాడ, పెడన, మచిలీపట్నంలలో ఘన స్వాగతం లభించింది. గుడివాడ బంటుమిల్లి రోడ్ పెద కాల్వ సెంటరు వద్ద సిపిఎం, ప్రజాసంఘాల శ్రేణులు యాత్ర బృందానికి ఘనస్వాగతం పలికాయి. బృందం నేతలకు పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం అక్కడి నుండి మార్కెట్ సెంటర్, మున్సిపల్ ఆఫీసు సెంటర్ వరకు మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. పెడన బస్‌స్టాండ్ వద్ద చేనేత కార్మికులు స్వాగతం పలికి పెడన కళంకారీ నేత బ్యాగ్‌లను యాత్ర బృందానికి అందించారు. మచిలీపట్నం జడ్పీ సెంటర్‌లో ఘటన స్వాగతం లభించింది. యాత్ర బృందంపై పూలవర్షం కురిపించారు. అనంతరం జడ్పీ, లక్ష్మీటాకీస్, జిల్లా కోర్టు, బస్టాండ్, రేవతి, మున్సిపల్ ఆఫీసు మీదుగా కోనేరు సెంటర్ వరకు ఎర్ర జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు కొడాలి శర్మ, సిహెచ్ రాజేష్, సిహెచ్.జయరావు, ఎం పోలి నాయుడు, కెవి.గోపాలరావు, మాజేటి శ్రీనివాసరావు, ఎండి యూనస్, టి చంద్రపాల్, ఠాగూర్, స్వామినాథం, ఎస్ మూర్తిరాజు, పంచల నరసింహారావు, జి రాజు, సిహెచ్ సుజాత, జయలక్ష్మి, దనశ్రీ, రమాదేవి, లక్ష్మి, నాంచారమ్మ, మున్వర్ బాషా, ఆలీ రాజా తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో స్వాగతం పలుకుతున్న నేతలు

ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ గురువారం గన్నవరంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు పాల్గొని కరపత్రాలు ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు, మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, అవుటపల్లి సాంబయ్య, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు

కార్మికులు కథం తొక్కాలి : సిఐటియు

ఈనెల 15వ తేదీన, 27 28 తేదీల్లో విజయవాడలో జరిగే ఆందోళన ప్రదర్శన కార్యక్రమాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కదం తొక్కాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం సంఘ కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీలు, ఆశాలు, పంచాయితీ వర్కర్లు, సివిల్ సప్లై ముఠా కార్మికులు, గన్నవరం బజారు ముఠావర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పి మహేష్, పాల్గొన్నారు.

సాధికార బస్సు యాత్రకు తరలిన నాయకులు

ప్రజాశక్తి - మొవ్వ : పామర్రులో అధికార పార్టీ గురువారం సాయంత్రం నిర్వహించిన సామాజిక సాధికార యాత్రకు నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలోని 21 గ్రామాల నుంచి మోటార్ సైకిల్, కార్లు, ఆటోలు లో ర్యాలీగా తరలి వెళ్లడంతో మొవ్వ మండల నుంచి పామర్రు వెళ్లే ప్రధాన రహదారి సందడిగా మారింది. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** సాధికార యాత్రకు పమిడిముక్కల మండలం నుండి నాయకులు, కార్యకర్తలు ఆటోలు, కారులు ట్రాక్టర్లలో పామర్రు తరలి వెళ్లారు. నాయకులు సొంటి వెంకటేశ్వరావు, ఏనుగు మసా న్రావు, ఖంబపు రాంబాబు, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, కొడమంచిలి మహేష్ తరలివెళ్లారు.

కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని ఏడవ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే రాఘువ, లుక్కా శ్రీనివాసరావు, షేక్ బాబావాలి, కటికల బాలాజీ తదితరులు పాల్గొన్నారు

బేబికేర్ క్యాబిన్లను ప్రారంభిస్తున్న జస్టిస్ ఎ.వి.శేషసాయి

అర్హులకు న్యాయసేవలు అందేలా కృషి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిన్ ఎ.వి.శేషసాయి

ప్రజాశక్తి - విజయవాడ : న్యాయసేవలు అర్హులందరికీ చేరేలా న్యాయసేవల కమిటీలు కషి చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ఎపి రాష్ట్ర సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిన్ ఎ.వి.శేషసాయి కోరారు. జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన ఎపి రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బేబికేర్ క్యాబిన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అర్హులందరికీ ఉచితంగా న్యాయ సహాయం అందుతుందన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. న్యాయ విజ్ఞానాన్ని అందించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసంఘటిత కార్మికులు, పని ప్రదేశాల్లో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తునట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం.బభిత, పరిపాలనాధికారి డాక్టర్ హెచ్.అమరలింగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రిఫరల్ రోగులకు పూర్తిస్థాయిలో చికిత్స : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా గుర్తించిన రిఫరల్ కేసులకు పూర్తిస్థాయిలో చికిత్స అందించేలా చూడాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తదుపరి చికిత్స అవసరమయ్యే రోగులకు అవసరమైన చికిత్స అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు.

టిడి బాండ్లపై కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ గురువారం విఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో టిడి బాండ్లపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కమిటీ చైర్మన్గా నగరపాలక కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నిర్వహించగా, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (రాజమహేంద్రవరం), అరుణవల్లి, విజయవాడ సెంట్రల్, నార్త్, ఈస్ట్, వెస్ట్ తహశీల్దార్లు వెన్నల శ్రీను, యం.మాధురి, వెంకట రామయ్య, పి. జాహ్నవి, విఎంసి డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) డి. వెంకట లక్ష్మి, గాంధీనగర్, గుణదల, పటమట, జాయింట్ సబ్ రిజిస్ట్రార్లు, ప్రసాద్, కష్ణ ప్రసాద్, చైతన్య, డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ అధికారి యం.వెంకట సుబ్బయ్యతో ప్రభుత్వ మార్గదర్సకాల అనుగుణంగా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విఎంసి కమిషనర్ మాట్లాడుతూ ఇకపై ట్రాన్సురబుల్ డెవలప్మెంట్ రైట్స్ ఇవ్వాలన్నా, పెండింగ్లో ఉన్న టిడి.ఆర్ బాండ్లను కమిటీ పరిశీలించిన తర్వాతే ఇవ్వాలన్నారు. కమిటీ ముందు 15 ప్రతిపాదనలు పెట్టారు. ప్రతి 15 రోజులకు జరిగే ఈ సమీక్ష సమావేశంలో ప్రతిపాదనకు ప్రభుత్వ మార్గదర్శకాలకు ప్రకారం అర్హులైన వారికి టి.డి.ఆర్ బాండ్లు ఇస్తామని కమిషనర్ అన్నారు.

రెడ్ శారీస్ వాలంటీర్ల ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 15న సింగ్‌నగర్ లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగే ప్రజారక్షణ భేరీ బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మహిళలతో రెడ్ శారీస్ ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శ్రీదేవి మాట్లాడుతూ నిరంతరం కార్మిక కర్షక, మహిళా, దళిత సమస్యలపై తమ పార్టీ పోరాడుతోందన్నారు. సింగ్ నగర్‌లో రెండో ఫ్లైఓవర్ నిర్మించాలని, మధ్యలో ఆగిపోయిన గుణదల ఫ్లైవోవర్‌ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కె.సరోజ, జి.ఝాన్సీ, జిల్లా నాయకులు ఎన్.సిహెచ్.సుప్రజతోపాటు నగర నాయకులు ఆషా, షకీలా, దేవీకుమారి, పిచ్చమ్మ, రత్నకుమారి, సి.హెచ్.అరుణ, బి.అమ్ములు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ శాఖా గ్రంథాలయంలో నిర్వహించనున్న 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 33వ డివిజన్ కార్పొరేటర్ వి.యన్. డి.ఎస్.ఎస్ మూర్తి (శర్వాణి మూర్తి చేతుల మీదుగా గురువారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ప్రాథమిక, హైస్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్,క్విజ్ , చిత్రలేఖనం, క్రీడా పోటీలు, దేశభక్తి గీతాలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.

కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లకు భవనాల గుర్తింపు : కలెక్టర్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో నిర్వహించే ఎన్నికల ప్రక్రియలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటుకు అనుకూలమైన భవనాలను పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి చేపట్టే ముందుస్తు చర్యలలో భాగంగా గురువారం కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ ఇబ్రహీంపట్నం నిమ్రా ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో నిర్వహించిన ఎన్నికల సమయంలో పెనమలూరు మండలం కానూరు పివిపి సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో వీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం ఏర్పడిన ఎన్‌టిఆర్ జిల్లాలో జరిగే ఎన్నికలకు ముందుస్తు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో 1781 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. మొత్తం 3,562 ఈవియంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్‌లను అదే ప్రాంగణంలో ఏర్పాటుకు విజయవాడ లయోల, స్టెల్లా కళాశాలలతోపాటు నిమ్రా ఇంజనీరింగ్ మెడికల్ కళాశాల భవనాలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎస్‌వి.నాగేశ్వరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, తహశీల్దార్ శ్రీనివాసరావు, నిమ్రా విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ డా టి.నారాయణ మూర్తి, ప్రిన్సిపల్ అక్బార్ ఖాన్ పాల్గొన్నారు.

కారిడార్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం ఎయిర్ పోర్ట్ కారిడార్ పనులను పరిశీలించారు. నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీ లేకుండా ఎప్పటికప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు స్వయంగా పరిశీలించి పనుల వివరాలు అడిగితెలుసుకొని పలు సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు నుండి గన్నవరం వరుకు జరుగుతున్న కారిడార్ పనులలో నూతన మోడల్ ఫ్లోరింగ్ టైల్స్ లను పరిశీలించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) కే.వి.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్ సురేష్, సానిటరీ సెక్రటరీ, అమినిటిస్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, ITHAMSETTI ADI SESHU DEVI (old name) W/o ITHAMSETTI SRINIVASA RAO, Resident of D.No.25-2-5, Vakamudi Vari St, Seethannapeta, Vijayawada, N.T.R.Dist-520003. I Have Changed My Name as (NEW NAME) **ITHAMSETTI AADI SESHU DEVI, W/o ITHAMSETTI SRINIVASA RAO.** Hereafter My Name is Known as **ITHAMSETTI AADI SESHU DEVI(New Name), W/o ITHAMSETTI SRINIVASA RAO.**

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.95/2017

బిట్వీన్:-
సనకా ఆదిశేషు అండ్ వగైరాలు ...వాదులు
అండ్
బావిరెడ్డి లక్ష్మీవెంకట పద్మావతి అండ్ అదర్స్ ...ప్రతివాదులు

టు,
ప్రతివాది నెం.3:- బావిరెడ్డి మాణిక్యలరావు, తండ్రి శ్రీనివాసరావు, నంగేగడ్డ గ్రామము, నాగాయలంక మండలం, క్రిష్ణా జిల్లా.
ప్రతివాది నెం.4:- బావిరెడ్డి రాధాక్రిష్ణా, తండ్రి శ్రీనివాసరావు, నంగేగడ్డ గ్రామము, నాగాయలంక మండలం, క్రిష్ణా జిల్లా.

పై నంబరు గల దావాలో వాది ప్రతివాదులపై పార్టిషన్ దావాను పైకోర్టులో వాది దావా దాఖలు చేయగా సదరు దావాలో 3వ మరియు 4వ ప్రతివాదులుకు దావా నోటీసులు నిమిత్తం ది. 17-11-2023న వాయిదా అయియున్నది. కావున సదరు 3, 4 ప్రతివాదులు అయిన మీరు ఆరోజున ఉదయం గం.10-30ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీరు పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము)

వాయిదా తేది:17-11-2023 **ఇట్లు**
వగ్వాల రవీంద్ర,
వాది తరుపు న్యాయవాది, అవనిగడ్డ,
సెల్.నెం.9441519758

వేలం ప్రకటన
మహారాజశ్రీ మైలవరం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం.36/14 ఇన్ ఒ.యస్.నెం.35/2014

బిట్వీన్:
బింగి వెంకటేశ్వరరావు మరియు ముగ్గురు ...డిహెచ్‌ఆర్స్
మరియు
దాసరి కోటయ్యస్వామి ...జెడిఆర్

కృష్ణాజిల్లా ప్రస్తుతం ఎన్.టి.ఆర్. జిల్లా మైలవరం మండలం, చంద్రాల గ్రామం ఆర్.యస్.నెం. 32/5రు దాఖలాగా గల 0-26 సెంట్లు నివేశన స్థలము ఆస్తి జె.డి.ఆర్ యొక్క సర్వ సంపూర్ణ స్వాధీన అనుభవ హక్కులతో గల ఈ ఇ.పి డిక్రీ బాకీ క్రింద చార్జి కాబడి వేలం కావలసియున్న స్థిరాస్తి నివేశన స్థలమునకు హద్దులు: **తూర్పు:** రాయల రామయ్య మరియు తిరుపతిరావు గారి స్థలము,
దక్షిణం: టి.గన్నవరం రోడ్డు, **పడమర:** కంభంపాటి విజయలక్ష్మి మరియు అంబటి నాగిరెడ్డి గారి స్థలం,
ఉత్తరం: పజ్జూరి స్వామి మరియు కాటూరు సుబ్బారావు గారి స్థలము.

పైన పేర్కొన్న ఆస్తిని పై తెలిపిన శ్రీ కోర్టువారు ది. 30-11-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు బహిరంగ వేలము వేయుదురు. కావలసిన వారు పాడుకొనవచ్చును.
డిహెచ్‌ఆర్ విలువ: రూ. 8,00,000/-
అమీనా విలువ: రూ, 6,00,000/-
మైలవరం
10-11-2023

ఇట్లు పి.వి.సాంబశివరావు,
డిహెచ్‌ఆర్ తరపు న్యాయవాది

మొదటిపేజీ తరువాయి

కార్మికోద్యమ నేత డేవిడ్

స్థానిక సమస్యలు, పన్నుల భారాలపై కూడా ఉద్యమించారు.

నేడు అంత్యక్రియలు

మన్నెం డేవిడ్ అంతిమయాత్ర శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, కుటుంబ సభ్యులు తెలిపారు. అజిత్‌సింగ్‌నగర్ లెనిన్ సెంటరులోని ఆయన స్వగృహం నుండి అంతిమయాత్ర జరుగుతుందని తెలిపారు.

భౌతికకాయంపై అరుణ పతాకం కప్పిన నేతలు

డేవిడ్ మృతి పట్ల సిపిఎం, ప్రజా సంఘాల నేతలు సంతాపం తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు, టి ప్రవీణ్ తదితరులు డేవిడ్ భౌతికకాయంపై అరుణ పతాకాన్ని కప్పారు. పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐద్వా నాయకులు కె సరోజ, జి ఝాన్సీ, సిఐటియు జిల్లా నాయకులు ఎన్‌సిహెచ్ సుప్రజ, టి ప్రభుదాస్, ఎంఎన్ పాత్రుడు, వై సుబ్బారావు, సిహెచ్ శ్రీను, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి అప్పన్న, యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబసు, నాయకులు గార్లపాటి లక్ష్మీ, మార్తమ్మ, సిపిఎం తూర్పు సిటీ నాయకులు బత్తుల చిన్నారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎస్‌కె నిజాముద్దీన్, ఎంనాగార్జున తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మిక నేత డేవిడ్‌కు విప్లవ జోహార్లు : బాబూరావు

డేవిడ్ మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు సంతాపం తెలిపారు. ఆయనకు విప్లవ జోహార్లర్పించారు. సాధారణ మున్సిపల్ కార్మికుడిగా పనిచేస్తూ విజయవాడ నగరంలో మున్సిపల్ కార్మికుల ఆదరాభిమానాలను చూరగొన్నారని, సిఐటియు, మున్సిపల్ కార్మిక నేతగా ఎదిగారని బాబూరావు గుర్తుచేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కషి చేశారని, కార్మికులను కూడగట్టి పలు ఉద్యమాలు సాగించారని తెలిపారు. సిపిఎంలో దశాబ్దాలుగా చురుగ్గా పనిచేస్తూ అనేక ఉద్యమాల్లో భాగస్వాములుగా ఉన్నారని కొనియాడారు. కొంత కాలంగా అనారోగ్యంగా ఉన్నా లెక్కచేయకుండా కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. డేవిడ్ మృతి మున్సిపల్ కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు.

డివి.కృష్ణ సంతాపం

డేవిడ్ మృతి పట్ల సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఫోన్లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ కార్మిక ఉద్యమానికి, పార్టీకి డేవిడ్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన మృతికి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

పెద్ద దిక్కును కోల్పోయాం
మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్

డేవిడ్ మృతితో యూనియన్ పెద్ద దిక్కును కోల్పోయిందని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, నాయకులు టి ప్రవీణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తూ, కార్మికుల తలలో నాలుకలా వ్యవహరించే డేవిడ్ మృతి యూనియన్‌కు తీరనిలోటని పేర్కొన్నారు.

సిపిఎం అంటే అత్యంత విశ్వాసం : సెంట్రల్ సిటీ కమిటీ

సిపిఎం అన్నా, యూనియన్ అన్నా అత్యంత విశ్వాసంతో డేవిడ్ ఉండేవారని, పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుల్లో ఆయన ముందుండి పనిచేసే వారని పార్టీ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు అన్నారు. నియోజకవర్గంలో జరిగిన అనేక ప్రజాపోరాటాల్లో డేవిడ్ అత్యంత చురుకుగా పని చేశారన్నారు. ఆయన పని చేయడమే గాక, కుటుంబ సభ్యులను, బంధువులను సైతం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేటట్లు చేసేవారని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

డ్రైన్లో పడి బాలుడు దుర్మరణం

చేశారు. కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి గురువారం ఇంటి సమీపంలో ఉన్న డ్రైన్లో పోలీసుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అవుట్‌ఫాట్ డ్రైన్‌లో బాలుడి రెండు చేతులు కనిపించేసరికి వెంటనే బాలుడిని పైకి తీశారు. బాలుడు అప్పటికే మృతి చెందాడు. నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం వల్లే బాలుడు మతి చెందాడని స్థానికులు, కుటుంబసభ్యులు విమర్శిస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్యం పసివాడి ప్రాణాన్ని బలి తీసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలుడి మతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం : ఎమ్మెల్యే వెలంపల్లి

బాలుడు మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, విఎంసి కమిషనర్ స్విప్నల్ దినకర్ పుండ్కర్ సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచారు. మతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ ఆర్షద్ అకీబ్ పాల్గొన్నారు. బాలుడి కుటుంబాన్ని సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పరామర్శించారు. నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టిడిపి మైనార్టీ నాయకులు ఎం.ఎస్ బేగ్, జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్ తదితరులు బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

బిజెపి ఓటమే లక్ష్యం

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై.కేశవరావు

మాట్లాడుతున్న కేశవరావు

ప్రజాశక్తి-గన్నవరం : రానున్న ఎన్నికల్లో దేశంలో బిజెపి ఓటమే కీలకంగా అందరూ పని చేయాల్సిన అవసరం ఉందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నేత వై. కేశవరావు పిలుపునిచ్చారు. గన్నవరంలోని అట్లూరి శ్రీమన్నా రాయణ మీటింగ్ హాలులో గురువారం ఏపీ రైతు సంఘం అధ్యక్షులు, సిపిఎం గన్నవరం మండల నాయకులు దివంగత దారుణ సత్య ప్రసాద్ మూడవ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సభకు సిపిఎం గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. తొలుత సత్య ప్రసాద్ చిత్రపటానికి కేశవరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు లు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం కేశవరావు మాట్లాడుతూ.. దేశంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే భారతదేశంలోని ప్రభుత్వ రంగం మొత్తం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుందన్నారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసి రైతులకు, కూలీలకు, కౌలుదారులకు పనులు లేకుండా చేస్తున్నారని, మరోవైపు దేశంలో ఐదు లక్షల పరిశ్రమలను మోత వేయించి కోట్లాదిమంది కార్మికుల జీవితాలను వీధిలో పాలు చేశారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలో వైసిపి, టిడిపి పార్టీల నేతలు ఇక్కడ తిట్టుకుంటూ ఢిల్లీలో మోడీ తోక పట్టుకుని తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ మోడీ కాళ్ల వద్ద పెట్టేసారని విమర్శించారు. వచ్చే ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఉంటుందో లేదో తెలియదు అన్నారు.డివన్ ప్రసాద్ రైతు సంఘానికి, సిపిఎం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. సిపిఎం మండల నాయకులు మల్లంపల్లి జయమ్మ, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నగదు బహుమతులు అందజేత

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : 2022 -23 విద్యా సంవత్సరానికి సంబంధించి మలబార్ గోల్డ్ డైమండ్స్ విజయవాడ వారు స్థానిక లేడీ యాంప్టిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 45 మంది ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సుమారు నాలుగు లక్షల నగదు బహుమతులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ పెద్దిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ డైమండ్స్ అసిస్టెంట్ స్టోర్ హెడ్ మొహమ్మద్ నస్రీ ,మార్కెటింగ్ మేనేజర్ కాసిం మరియు ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. మహమ్మద్ నస్రీ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ సంస్థ తమ లాభాలలో ఐదు శాతం పేద విద్యార్థులకు సహాయం అందిస్తామన్నారు. మహమ్మద్ ఖాసిం మాట్లాడుతూ కష్ణాజిల్లాలో ఏకైక ప్రభుత్వ మహిళా కళాశాల కాకుండా అత్యధిక విద్యార్థులు ఇంటర్ విద్యలో జేరి ఈ కళాశాల ఫలితాలలో రాష్ట్రస్థాయిలో సాధించటం ఎంతో గర్వకారణం అన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ అయినంపూడి ఆనంద్ కుమార్, అధ్యాపకులు రాంబాబు, సురేష్, సాజిదా సుల్తానా పాల్గొన్నారు.

పాముకాటు బాధితురాలికి పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : టిడిపి ప్రభుత్వ హయాంలో పాముకాటు బాధితులకు అందించే చికిత్స మెరుగు పరచకుండా యథ్యాలు యాగాలు చేశారని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పాముకాటు బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మోపిదేవి మండలం వెంకటాపురం కాలనీకి చెందిన పాము కాటు బాధిత బాలిక కొండపల్లి విహారికను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సౌకర్యాలు, వైద్య చికిత్స విధానం పూర్తి స్థాయిలో ఆధునికరించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, వెంకటాపురం గ్రామ ప్రముఖులు, వైసీపీ నాయకులు తుమ్మా రవి పాల్గొన్నారు.

బాలికను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ సింహాద్రి రమేష్

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

మాట్లాడుతున్న సిఐ నరసింహమూర్తి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: రోడ్డు భద్రతపై అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని, విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రమాదాల పై అవగాహన పెంపొందించుకోవాలని సీఐ నరసింహ మూర్తి అన్నారు. స్థానిక హనుమాన్ జంక్షన్లోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం రోడ్డు రవాణా భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రస్తుతకాలంలో ఎంతో మంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యి,ప్రాణాలను కోల్పోతు న్నారని, నేటి కాలంలో అందరూ నిర్లక్ష్యభరితంగా ప్రయాణం చేస్తున్నారని, తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని, నిబంధనలను పాటించా లన్నారు. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రాజేష్, ఎ.జి.యం పార్థసారధి, అకడమిక్ కో- ఆర్డినేటర్ ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

వడ్లమన్నాడులో 'పల్లెకు పోదాం'

గుడ్లవల్లేరు మండలంలో...

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వడ్లమన్నాడు గ్రామ సచివాలయంలో గురువారం "పల్లెకు పోదాం" కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వల్ల లబ్ధిపొందిన వారి వివరాలు, వాటి వల్ల గ్రామ ప్రజలకు ప్రయోజనం ఎలా కలిగిందో, ఈ కార్యక్రమాల వల్ల గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతున్నవో ఒక డిస్ ప్లే బోర్డు ద్వారా ప్రతి సచివాలయంలో తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామ సచివాలయంలో నిర్దేశించిన తేదిలలో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతుందని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. పార్టీ నాయకులు పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ శాయన వెంకట పూర్ణ రవి కుమార్, కష్ణా జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకర రావు, కొండాలమ్మ గుడి ఛైర్మన్ పి.ఎ.సి.యస్. అధ్యక్షులు శేషం గోపి , కె.డి.సి.సి. డైరెక్టర్ పడమటి సుజాత , సర్పంచ్ కటికల జ్యోతిలత , గాదేపూడి సర్పంచ్ వీర్నాల లక్ష్మణ రావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఘంటసాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ఘంటసాల మండల పరిధిలోని యండకుదురు సచివాలయంలో జరిగింది. గ్రామ సచివాలయం వద్ద గురువారం పంచాయతీ సర్పంచ్ ముళ్లపూడి పట్టాభి రామారావు అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగనన్న పేరిట వివిధ సంక్షేమ పథకాల ద్వారా సచివాలయ పరిధిలో ఇప్పటికే లబ్ది పొందిన నగదు వివరాలతో కూడిన బోర్డును జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీ కష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్ ఆవిష్కరించారు. అలాగే సచివాలయ పరిధిలో జరిగిన అభివద్ధి కార్యక్రమాలతో కూడిన బోర్డును ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి యార్లగడ్డ శివరామప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్ గుత్తికొండ కిషోర్, లంకపల్లి పీఏసీఎస్ ఛైర్ పర్సన్ గల్లా గిరిష్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు సిద్ధినేని రాంప్రసాద్, పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమం గురువారం మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో దివి మార్కెట్ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రానికి తిరిగి జగనన్నే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అనేదానిపై వివరించారు. పులిగడ్డ క్లస్టర్ గ్రామానికి ఇప్పటివరకు అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం రూ 31.47 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో ఎం మరియాదేవి, సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

నేటి నుంచి 'పల్లెకు పోదాం'

ప్రజాశక్తి-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న పల్లెకు పోదాం కార్యక్రమాన్ని శుక్రవారం నుంచి పెదపారుపూడి మండలంలో ప్రారంభమ వుతుందని మండల పరిషత్ అభివద్ధి అధికారి టి సీతామహాలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయితీ గ్రేడ్ వన్ పంచాయతీ గ్రేడ్ 5 సమావేశంలో ఆమె మాట్లాడుతూ పదో తేదీ నుండి 22వ తేదీ వరకు పెదపారుపూడి మండలం పరిధిలోని సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు. శు క్రవారం భూషణ గోళ్ళ సచివాలయం వద్ద, 14వ తేదీన పెదపారుపూడి, 15వ తేదీన చిన్నపారుపూడి, 16వ తేదీన వానపాముల, 17వ తేదీన వెంట్రప్రగడ-వన్ 20వ తేదీన వెంట్రప్రగడ టు 21వ తేదీన ఎలమర్రు 22వ తేదీన మోపర్రు గ్రామాల్లో గల సచివాలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి -హనుమాన్ జంక్షన్ : గంగానమ్మతల్లి దయతో వర్షాలు కురిసి రైతు కుటుంబాలు సుఖ సంతో షాలతో ఉండా లని టీడీపీ గన్న వరం నియోజకవర్గ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బిళ్లనపల్లిలో నూతనంగా నిర్మిం చిన గంగానమ్మతల్లి ఆలయ ప్రతిష్టామహోత్సవం గురు వారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల మహిళలు,స్థానికులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రసాదాలు నివేదించారు. ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు అమ్మవారికి 20వేల విలువచేసే పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఆలయ అభివద్ధి నిమిత్తం రూ. 1,00116 విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర బీసీ సెల్ కార్య దర్శి చెన్నుబోయిన శివయ్య, రాష్ట్ర వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షుడు వేగిరెడ్డి పాపారావు, వీరమాచినేని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి నగదు వితరణ

వితరణ అందజేస్తున్న తోట ప్రసాద్

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో జరుగు అభివృద్ధి పనులు నిమిత్తం 5 అంతస్తుల రాజగోపురం నిర్మాణం కొరకు తోట దుర్గాప్రసాద్ ఆయన కుమారుడు కోడలు తోట శ్రీరామ్, అనురాధ దంపతులు 50,000 గురువారం అంద జేశారు. ఈ మేరకు ఆలయ అభివద్ధి కమిటీ ఛైర్మన్ చంద్రాల హరి రాంబాబు, సభ్యులు టి నాగవెంకట సాంబ శివరావు, జోగా సూర్యప్రకాష్, ఆలయ ఈవో షణ్ముగం నటరాజన్ కు నగదును అందజేశారు.

దేవాలయం మరమ్మతులకు విరాళం : కన్నవారిని మర్చిపోకుండా వారి పేరు మీద దేవాలయం మరమ్మతులకు కర్రే కుటుంబ సభ్యులు వితరణ అందించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. గురువారం రూరల్ మండలంలోని బిల్లపాడు గ్రామంలో ఆర్సీఎం చర్చి మరమ్మత్తుల నిమిత్తం కర్రే నాగమణి, ఆమె కుమారులు వెంకటగిరి, సుధీర్ కుమార్ లు తన తండ్రి సుబ్బారావు, సోదరుడు విజయ్ కుమార్ ల జ్ఞాపకార్థం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు చేతుల మీదుగా రూ.1లక్ష చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు మురళి, నాయకులు మెండు జోజి బాబు, నాగశాస్త్రి , వీరనాచారయ్య పాల్గొన్నారు.

కొండాలమ్మను దర్శించుకున్న జెసి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి ని జిల్లా జాయింట్ కలెక్టర్ అప రాజిత సింగ్ గురువారం దర్శనం చేసుకున్నారు. ఆలయ మర్యాదలతో ఆమెకు తీర్థ ప్రసాదాలు అందించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు, ఛైర్మన్ శేషం గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

అక్రమ కేసులు అమానుషం : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎస్సీ నేత మహాసేన రాజేష్ పై కొందరు మీడియాలో పనిచేస్తున్న వ్యక్తులు అక్రమ కేసులు పెట్టడం అమానుషమని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో సీఐ ఎల్ రమేష్ టిడిపి నాయకులు ఫిర్యాదు చేశారు. గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్లిన టిడిపి నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మహాసేన రాజేష్ కు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే ప్రయత్నం చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, మాచవరపు ఆదినారాయణ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న డప్పు కళాకారులు

'జిల్లా కేంద్రం నుంచే గుర్తింపు కార్డులివ్వాలి'

ప్రజాశక్తి-వత్సవాయి: డప్పు కళాకారులకు జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ద్వారానే గుర్తింపు కార్డులివ్వాలని ఎపి డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కుటుంబరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వత్సవాయి మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయ అధికారి ఎస్.రాజు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ 2006 నుండి ఎపి డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాట ఫలితంగా 2013లో డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు సాధించామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్, రాష్ట్రం విడిపోయాక విజయవాడ నుండి ఇస్తూ వచ్చిన ప్రభుత్వ గుర్తింపు కార్డులను తిరిగి పోరాటం ద్వారా జిల్లా కేంద్రాల నుండే ఇచ్చే విధంగా సాధించామన్నారు. నేడు మళ్లీ విజయవాడ నుండి ఇస్తామంటున్న ప్రకటన ద్వారా నిరక్షరాస్యులైన దళిత డప్పు కళాకారులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. జిల్లా కేంద్రం నుంచే గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్ హనుమంతరావు, బి.రాము, జి.ఆదాం, వి.వెంకటరత్నం, కె.వీరబాబు, బెంజమిన్, బాబు, నాగేశ్వరరావు, ప్రభాకర్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కెసివి చిన్నారులతో దీపావళి వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: దీపావళి పండుగ ప్రతి ఒక్కరికీ వెలుగులు,సుఖ సంతోషాలు అందించాలని చెన్నైస్ అమీర్త

హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ రెడ్డి బొట్ట అన్నారు. ఎంజి రోడ్డులోని కళాశాలలో ఎస్‌కెసివి చిల్డ్రెన్స్ ట్రస్ట్ అనాధ చిన్నారులతో దీపావళి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలసి కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం క్రాకర్స్ కాల్చుకుని వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ కళాశాల విద్యార్థులు వీధి బాలలు, అనాధ పిల్లలతో వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం కూడా నిర్వహించి వారికి కావాల్సిన బట్టలు, పుస్తకాలు, పెన్నులు,నిత్యావసర వస్తువులు అందిస్తున్నామని అన్నారు. అలాగే వీరికి తమ కళాశాల విద్యార్థులు స్వయంగా చేసిన స్వీట్లు పంపిణీ చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధిత పిల్లలకు నవంబర్ మాసానికి పౌష్టికాహారం అందజేశారు. పట్టణంలోని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం ఆరు వేల

రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది కోటి, విజయ్ కుమారి, లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది రాజ్యలక్ష్మి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ టేబుల్ టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్- 14, 17, 19 టేబుల్ టెన్నిస్ పోటీలలో పటమట చేన్నుపాటి రామ కోటయ్య ఇండోర్ స్టేడియం విద్యార్థులు పథకాలు సాధించారని కోచ్ యాతం దామోదర్ రెడ్డి, భార్గవి వెన్నపూస ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4, 5 తేదీలలో గుంటూరులోని జెమ్ స్కూల్ నందు జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీలలో దమున్ టి టి అకాడెమీ క్రీడాకారులు కష్ణా జిల్లా తరపున పాల్గొని పథకాలు సాధించారని అన్నారు. అండర్-14 సింగిల్స్ బాలుర విభాగంలో ఎన్.ఋషీల్ రజత పతకం, బి. హర్షిత కాంస్య పతకం, అండర్-17 బాలికల విభాగంలో పి. స్నేహిత రజత పతకం, ఎం. తన్వి కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అండర్ 17 బాలుర విభాగంలో పి.సత్య బాంగారు పతకం సాధించారని అన్నారు. హర్షిత, రుషీల్, లోహిత్ అండర్-14లో బంగారు పతకం, ఐశ్వర్య, ఉజ్వల అండర్-14

బాలికల విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. సంహిత, తన్వి అండర్-17 బాలికల విభాగంలో, పి. సత్య, పి. ఉపేందర్ అండర్-17 బాలుర విభాగంలో పథకాలు సాధించారన్నారు.

కరాటేలో కెబిఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇటీవల జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో కేబీఎన్ కళాశాల యుజీసీ ఉమెన్ స్టడీస్ కరాటే శిక్షణా విభాగం విద్యార్థులు పలు బహుమతులను సాధించటం పట్ల గురువారం కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు తెలిపారు. తమ కళాశాల ఆవరణలో కళాశాల, పాఠశాల విద్యార్థినులకు ఉచిత కరాటే శిక్షణా కార్యక్రమాన్ని గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్నామన్నారు. అందులో శిక్షణ పొందిన విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. జేకే గోజు ర్యూ కరాటే అకాడమీ నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాప్ రైల్వే ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో ఇటీవల జరిగిన పోటీల్లో పలు బహుమతులను పొందినట్లు పేర్కొన్నారు. అందులో తమ విద్యార్థి ఎం దాక్షాయణి, టీ హాసిని కటా విభాగంలో ద్వితీయ స్థానం,జీ దర్శిక, కే లాలిత్యలు తతీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అభినందించినట్లు వివరించారు.

బాణాసంచా వ్యాపారులకు అవగాహన

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం పోలీస్ సర్కిల్ పరిధిలోని బాణాసంచా వ్యాపారులకు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం డివిజన్ ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తూ నిషేధిత టపాసులను విక్రయించరాదన్నారు. ఇసుక బకెట్లు, అగ్నిమాపక సామాగ్రి అందుబాటులో ఉంచుతూ తగు జాగ్రత్తలతో వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా విక్రయాలను కొనసాగించాలన్నారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ తదితర శాఖల అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నియమాలను ఉల్లంఘించి దుకాణాలు ఏర్పాటు చేసినా రక్షణ చర్యల్లో అలసత్వం వహించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ మోహన్ రెడ్డి, మైలవరం జి.కొండూరు, రెడ్డిగూడెం ఎస్సైలు పాల్గొన్నారు.

జాబ్ కేలండర్‌పై తెలుగుయువత నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్: జాబ్ కేలండర్ అమలుపై ప్రభుత్వ వైఫల్యంపై రాష్ట్ర తెలుగు యువత పిలుపు మేరకు పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు ఆర్. మాధవ ఆధ్వర్యంలో 44వ డివిజన్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి శాంతియుతంగా నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.మాధవ మాట్లాడుతూ ప్రతి యేడు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని యువతను నమ్మించి మోసం చేసిన జగన్ మరో అయిదు నెలల్లో

అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో మళ్ళీ కల్లబొల్లి కబుర్లతో,నయవంచన మాటలతో మోసం చేయడానికి మళ్లీ సిద్దపడ్డాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజ్జీ బడుగు గణేష్, కొప్పుల నాగబాబు, ధనేకుల హరికష్ణ, పూజలశ్రీను, బాష, శశి, శ్రీనివాసరాజు, గూడేల మహేష్, మైలపిల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

19న శ్రీరామ్ ఫైనాన్స్ విజయవాడ మారథాన్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ వాసులకు ఆరోగ్యంతో పాటు, నడకపై అవగాహన కల్పించేందుకు విజయవాడ రన్నర్స్ అధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన శ్రీరామ్ ఫైనాన్స్ విజయవాడ మారథాన్ నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు మని దీపక్, నాగేశ్వరరావు తెలిపారు. మారథాన్ కు సంబందించిన వివరాలను తెలియ చేసేందుకు నగరంలోని ఓ హక్షటల్ లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. . ఈ సందర్భంగా దీపక్ మాట్లాడుతూ గత ఏడు సమత్సరలుగా మారథాన్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మారథాన్ కు నగరవాసుల నుండి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. 5కె, 10కె 21కె విభాగాలుగా మారథాన్ ఉంటుందన్నారు. రన్‌లో పాల్గొనే వారికి టీ షర్ట్, గుడి బాగ్, ట్రైమింగ్ చీప్ విత్ లైవ్ ట్రాకింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. పూర్తి చేసిన ప్రతి క్యరికీ మెడల్, సర్టిఫికేట్, రేస్ డే ఫొటోస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. మారథాన్ లో పాల్గొనేవారు www.Vijayawadarunners.com వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

'నయారా' గ్యారెంటీడ్ పథకం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ డౌన్ స్ట్రీమ్ ఎనర్జీ కంపెనీ అయిన నయారా ఎనర్జీ సంస్థ ఆధ్వర్యంలో వార్షిక ప్రత్యేక పండుగ సందర్భంగా సబ్‌కీ జీత్ గ్యారెంటీడ పథకాన్ని ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి కష్టమర్‌కు ఉపయోగపడే విధంగా వినూత్నంగా ఆఫర్లు అందిస్తున్నామని తెలిపారు. రు.200లుఅంతకంటే ఎక్కువ పెట్రోల్ కొనుగోళ్లపై రూ.వెయ్యి వరకు హామీ ఇవ్వబడిన ఇంధన వోచర్‌లను అందించనున్నట్లు తెలిపారు. ఇంధన వోచర్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు గెలుచుకోవచ్చన్నారు.

అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ఆఫర్లు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ:
వినియోగదారులకు మంచి ఉత్పత్తులను అందించాలనే ఉద్దేశంతో అమెజాన్ ఆధ్వర్యంలో గ్లోబల్ సెల్లింగ్‌ను ప్రారంభించినట్లు సంస్థ మేనేజర్ ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవ ఆఫర్‌లో భాగంగా ఫ్రైడే సంబరాలను ఈనెల 17వ తేదీన ప్రారంభమై 27వ తేదీ వరకు గ్లోబల్ సెల్లింగ్ ఉంటుందని తెలిపారు.ఇందులో వినియోగదారులు వారికి కావాల్సిన వస్తువులను ఆఫర్లలో కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా గ్లోబల్ సెల్లింగ్‌లో భాగంగా పెద్ద ఎత్తున ఉత్పత్తులను అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

11న మైనార్టీ సభను జయప్రదం చేయండి : వెలంపల్లి

ప్రజాశక్తి-భవానీపురం

జాతీయ మైనారిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 11న ఇందిరా గాంధీ స్టేడియంలో జరగనున్న వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేయుచున్న నేపథ్యంలో ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు కోరారు. గురువారం స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మైనార్టీ సోదరులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలంపల్లి

మాట్లాడుతూ ఈ నెల 11న జరగనున్న సభను మైనారిటీలు విజయవంతం చేయాలని కోరారు. మైనారిటీలకు పెద్దపీట వేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. గతంలో మైనారిటీలపైన చంద్రబాబు దేశ ద్రోహం కేసులు పెట్టారని గుర్తు చేశారు.మైనారిటీ సోదరులను చిన్న చూపు చూసిన వ్యక్తి చంద్రబాబు అని దుయ్యబట్టారు.నేడు జగన్ మోహన్ రెడ్డి మైనారిటీలను అక్కున చేర్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ఖాజా, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దిన్,41వ డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్, 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ అకిబ్ అర్షద్, జిఎంసి బాష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.